**ఆమె నేత్రాలు అశ్రు పూర్ణ కలశా లయినాయి. చెక్కిళ్ళు చిత్తడి అయినాయి. ఊర్పులు దీర్ఘ తరాలైపోగా వక్షస్సు ఎగసి ఎగసి పడుతోంది.**

# పుత్రకామన

## లల్లాదేవి

కంఠస్వరం కాతర మయింది. "ఓయి పురుషుడా! నేను నీ సమార్థాన్ని అయినా నన్నదొక మాట! నా బ్రతుకులోని అర్థమంతా నీవే అయినావన్నది నిజమయిన మాట!

స్త్రీ తన వాడయిన పురుషునితో ఆత్మను అనుసంధానం చేసి. మనసుతో పెనవేసి, శరీరంతో భౌతిక సుఖాలను అందించేది ఎందుకు?

తల్లి కావాలన్న కామనతోనే కదా! నా వారు అందరినీ వదలి నీ వెంట నడచి వచ్చింది-నీ ఓదార్పుల కోసం ఆశించి కాదు. నీ నించి తల్లిని కావాలన్న తపనతో కరగ్రహణం చేశాను. తనువూ మనసూ ఆత్మ అన్నీ అర్పించుకున్నాను. ఫలితాంశం ఎడారిలో ఎండమావి అయిపోయింది. నాకు ఇంకేమిటి దారి" అన్నదామె.

ఆమెను కరగ్రహణం చేసి. ఆత్మార్పణను స్వీకరించి. మనోపటలం మీద చెరగని ముద్రలు వేసి. శరీరాన్ని శయ్యగా మార్చుకున్న ఆ పురుషుడు విచారవదనంతో తల దింపుకున్నాడు. కనురెప్పలు మూసుకున్నాడు.

విశాల నయనాంచలాల నించి అశ్రు బిందువులు చివ్వున దూకి టప్పున నేలమీద పడ్డాయి. అవి ఇంకిపోయేలోగా మనసుని దిటవుపరుచుకున్నాడు.

"కళావతీ! మహత్వపూర్ణమయిన మాతృత్వ ఆకాంక్ష స్త్రీలకు సహజమే! కాని నీవు తల్లివి కాలేకపోవటం విధి మనకు విధించిన శిక్షమాత్రమే! దిక్కుతోచని ఈ స్థితిలో నీకు ఏ దారి చూపగలను.

కావాలంటే మూడు సముద్రాల మంచు పర్వతాల మధ్యనున్న భరత ఖండాన్ని జయించి నీకు కానుకగా అర్పించుకోగలను.

అశేషమయిన సంఖ్యాబలంతో ఉన్న ఆలమందలను బ్రాహ్మణులకు దానమిచ్చి దేవతలను తృప్తిపరచగలను.

నీకోసం నా తలను కందుకంలా నీ పాదాలముందు దొర్లించగలను. కాని నిన్ను తల్లిని చేయలేను కదా!" అన్నాడతడు. సిగ్గువల్ల అతని తల భూమిలోకి కూరుకుపోతోంది.

సంతు లేకపోవట మనేది కేవలం విధి చూచిన చిన్నచూపు. దాన్ని తన అసమర్థతగా భావించుతున్న అర్ధాంగికి ఏమి చెప్పాలో అతనికి అర్థం కాలేదు.

తల్లి కావాలన్న తపన ఆమెను తప్పు దారి పట్టిస్తోంది. స్త్రీ పురుషయోగం సజావుగానే సాగుతున్నా కొందరు తల్లులవుతారు. తమ కులాన్ని పెంచుకుంటారు. కొందరు తల్లులు కాలేకపోవటంలోని అర్థమేమిటో ఆ విధాతకే తెలియాలి.

కారణం ఏదయినా బాధ అనివార్యం కదా!

ఆ బాధ ఆలోచనను కొంచెపరచి అపార్థాలను సృష్టిస్తోంది.

అహిఛత్రానికి దక్షిణంగా అయోధ్యకు ఈశాన్యంగా గంగా తీరాన ఉన్న కన్యాకుబ్జ నగరమది. అతడు గంగాతీర మైదానాల్లో ఆలమందలను మేపుతూ జీవనం సాగిస్తున్నవాడు. పేరు ద్రమిళుడు! గోపాలకుడు!!

అశేషమయిన ఆలమందలు అతనికున్నాయి. అతని గోశాలలు క్రోసుల పర్యంతం విస్తరించి ఉన్నాయి. అతని పూర్వీకులు దక్షిణా పథంనించి ఎత్తివచ్చిన వారు. ఉత్తరాదివారింటి ఆడపడుచు అయిన కళావతి అతని అర్ధాంగి.

వారు నిస్సంతులయిన దంపతులు. ఎన్ని గోశాలలున్నా ఎంత సంపదలున్నా. వారి ఇరువురి శారీరక సామర్థ్యం పరిపూర్ణమయినదే అయినా పుత్రోదయం ప్రాప్తించలేదు

అందుకు విధాత తమను చిన్నచూపు చూచినాడని భావించి మిన్నకున్నాడు ద్రమిళుడు.

కాని అతని అర్ధాంగి. ఉత్తరాది వారింటి ఆడపడుచు అయిన కళావతి మాత్రం అలా

(ఆధారం: బ్రహ్మ వైవర్తం: ఆకాంక్ష: ఆర్య అనార్య మనోవృత్తుల చిత్రీకరణ. కథాకాలం: క్రీస్తుపూర్వం-500 సంవత్సరాలు)



నిర్లిప్తురాలు కాలేకపోయింది. బ్రాహ్మణులకు దాన ధర్మాలుచేసి బ్రాహ్మణులనుంచి ఆశీస్సులు, సలహాలు సంపాదించింది.

నిరంతరం బాటసారులయిన యోగులను అవధూతలను ప్రార్థించి వారి అనుగ్రహం సంపాదించి ఎన్నో మూలికలను సంపాదించింది. అవన్నీ బూడిదలోపోసిన పన్నీరు వలె, అడవికాచిన వెన్నెలవలె తోడు దొరకని యీడువలె నిరర్థకమయినాయి. ఒక్క ప్రయత్నమూ ఫలించలేదు.

ధనాన్ని వ్యయపరచి అయినా మరొకలా అయినా స్వయంకృత ప్రయత్నాలలో ప్రపంచంలో మరేదయినా సాధించవచ్చు. కాని మాతృత్వాన్ని మాత్రం సాధించలేనని ఆమెకు అర్థంకా సాగింది. ఆ విషయం అర్థమయినప్పటినించీ బ్రతుకు నిరర్థకమని మనసు వ్యధాకులితమవుతోంది.

అయినప్పటికీ ఆమె ప్రయత్నాలు మానివేయలేదు. వేత్తలయిన వారందరినీ అడుగుతూ వారుచెప్పినట్లు చేయసాగింది. అప్పుడప్పుడు తన వాడయిన పురుషుని ముందు తన బాధను ఇలా వ్యక్తీకరిస్తోంది.

అతడేమి చేయగలడు?

విధివిలాసం వేరొక విధంగా వున్నప్పుడు మనసుని చంపుకోవటం తప్ప మరొకదారి లేదని భావించాడు. అతని నిర్లిప్తత ఆమెను మరింత కృంగదీస్తోంది.

శయ్యామందిరంలో రతి క్రీడకు ఉపక్రమించాలని దరిచేరిన భర్తను తన సమస్యతో వేధించసాగిందామె. అతడి ఉత్సాహమంతా నీరుకారిపోయింది.

ఎవరూ తీర్చలేని సమస్యతో సతమతమవుతున్న కళావతి వంక జాలిజాలిగా చూసి శయన మందిరాన్నివిడిచి వెళ్ళిపోయినాడతడు. కళావిహీనురాలై ఒంటరిగా శయ్యమీద మిగిలిపోయింది కళావతి.

రెండు ఝాములు దాటే వరకూ ఆమెకు నిద్రపట్టలేదు. ఇంకో నిద్రపడుతుందన్న ఆశలేదు. మరొక ఝాముగడిస్తే మళ్ళీ ఆలమందలు నిలిచివున్న కొట్టంలో సందడి ప్రారంభమవుతుంది. పని వారు ఏవో చెణుకులు విసురుకుంటూ పనిపాటలు సాగిస్తారు. తెల్లవారుతుంది.

వారందరికీ వంటలుచేసి వడ్డింపులు పూర్తిచేసేసరికి పగలు సగం గడచిపోతుంది. మిగిలిన సగం మళ్ళీ రాత్రి భోజనాలను తయారు చేయించడానికి,వడ్డింపులకు సరిపోతుంది. శరీరాన్ని విశ్రాంతికోసం శయ్యకు చేర్చగానే ఆలోచనలు ముట్టడిస్తాయి. నిద్రకాచిన మాతృత్వ మహత్వ ఆకాంక్ష విశ్వరూపంలో ప్రత్యక్షమవుతుంది.

అందు గురించి మాట్లాడాలంటే భర్తకు విసుగు. మాట్లాడకుండా ఉండటం తన చేత కాదు.

ప్రధాన సమస్య అలాగే ఉండిపోగా ఇది ఉపసమస్య.

ఇదంతా జ్ఞాపకం రాగానే ఆమెకు పిచ్చెక్కినట్టు అయిపోయింది. మనసు వ్యధాభరిత మయింది.

రెండవ యామం దాటిన కొద్దిసేపటికి అశాంతిగా శయ్యను వీడి వెలుపలకు వచ్చిందామె. భర్త అనుగ్రహం ఉన్నప్పుడే శయన మందిరం స్వర్గతుల్య మవుతుంది.

అతడు కోపంతో ఒంటరిగా విడిచి



పో యాక శయ్యామందిరం స్మశానంతో సమాన మవుతుంది. మెత్తని శయ్య రాసి పోసిన భస్మ తల్పంలా అయిపోతుంది.

ఒక్క క్షణం కూడా ఆ భస్మతల్పంపై మేను వాల్చలేక అవతలకు వెళ్ళిపోయిందామె. ఇంటిలో కాలు నిలవలేదు. అలా వీధుల వెంట నడుచుకుంటూ గంగాతీరానికి చేరుకుంది కళ :

కొంతసేపు గంగాతీర సైకతాలపై పిచ్చెత్తిన దానిలా ఒంటరిగా తిరిగింది. తన దురదృష్టాన్ని మహాదేవుని జటాటవి నించి ఉరికి మందాకినిగా పయనించి మంచు మలపైకి దిగివచ్చిన గంగా తరంగాలతో చెప్పుకుని ఏడ్చిందామె.

మంచుమల పైనించి దిగివచ్చి గంగగా మారిన మందాకిని ఉత్తర భారతాన్ని పవిత్రంచేస్తోంది. గంగా మహాదేవి అపాంగ తరంగాలతో. పవిత్ర సలిల ధారలతో సంచితమై పోతోంది ఉత్తర పవిత్ర భారత భూమి.

గంగా తరంగిణి అసగా అన్నపూర్ణ!

ఔత్తరాహులయిన భారతీయులకు గంగా తీరమైదానాలు సువిశాలమై. సుక్షేత్రములై ఆకలి చల్లార్చుతున్నాయి. ఆ పవిత్ర నదీమ తల్లి జీవ జలధారలతో వారికి దాహశాంతి అవుతోంది. కన్నతల్లి కొంతకాలమే స్తన్యమిచ్చి పోషిస్తుంది. కాని ఈ తల్లి బ్రతికినంతకాలం దాహాన్నీ, ఆకలినీ తీర్చుతుంది. ఈ గంగా తరంగిణి కన్నతల్లి కన్నా మిన్న.

కాని ఈమె కూడా తన గోడు పట్టించుకోలేదు. వరమిచ్చి కడుపు పండించలేదు అని ఆలోచిస్తోంది కళావతి.

అలాగే అశాంతిగా తిరుగుతున్న ఆమెకు మూడవ ఝాము ముగియగానే వెనుదిరిగి పోవాలనిపించింది.

నిర్నిద్రంగా గడిచిపోయిన ఆ రాత్రి చాల దురదృష్టకరమయిన మరొక రాత్రి మాత్రమే! ఇలాంటి రాత్రులు యౌవనాంకురమయిన తరువాత ఎన్నో గడిచిపోయినాయి. మరికొన్ని ఇలాగే గడిచిపోతాయి. అప్పుడు వృద్ధాప్యం సమీపించి వెకిలిగా నవ్వుతుంది. తాను వంచితురాలు అయి అనివార్యంగా వృద్ధాప్యంలోకి జారిపోతుంది. ఆ తరువాత మరణమనే మెత్తని కౌగిలిలో ఒదిగిపోవటమే జరుగుతుంది.

పుట్టటం, కొంతకాలం బ్రతకటం. అనివార్యంగా మృత్యువు యిచ్చే మెత్తని కౌగిలిలో ఒదిగిపోవటం — ఇదే జీవితమైతే ఈ జీవితానికి అర్థమేమిటి? అంతర్యమేమిటి ?? ఆలోచిస్తూ అడుగులు భారంగా వేస్తోంది కళావతి.

వేకువ నీలికలువలా వికసిస్తూ ఉషస్సుకు స్వాగతం పలుకుతోంది. వడిగా అడుగులు వేయాలని ప్రయత్నించిందామె.

అల్లంత దూరాన ఓ నీడ కన్పించడంతో పురోగమనం నిరోధితముయిపోయింది. మణి మేఖలనుంచి వ్రేలాడుతున్న పచ్చల పిడిబాకుపై దక్షిణ హస్తాన్నుంచి సిద్ధంగా నిలబడిందామె.

ఆ నీడ ఆమెకు అంతలో చేరువయింది.

ముండనం చేయించుకున్న శిరస్సున పంచ శిఖలున్నాయి. ధవళ ధవళాయితంగా యజ్ఞోపవీతం సత్వతేజాలను విరజిమ్ముతోంది. చంకనున్న వ్యాఘ్రచర్మం కొసలు డీగిసలాడుతున్నాయి. పుట్టంచు కాశ్మీర హొంబట్టు పసిమి వర్ణంలో ఉంచికాబోలు చీకటితో కలియబోతున్నది.

క్రరతో చిత్రించిన పాదరక్షలు ఇసుకలలో కూరుకుపోతూ ఉండగా నెమ్మదిగా నడచి వస్తున్నాడు విప్రుడు.

మణి మేఖలనున్న పచ్చల పిడి బాకు పైనించి దక్షిణ హస్తాన్ని ఈవలకు లాగి అభివాదం చేసింది కళావతి.

"సత్ సంతాన ప్రాప్తిరస్తు" అని దీవించినాడు విప్రోత్తముడు ఆ ఆశిస్సును విన్న కళావతి పకపకా నవ్వసాగింది. నవ్వటం ముగియవచ్చాక కన్నులు ఆర్ద్రమయి కంఠం రుద్ధమయిపోయింది.

"ఎందుకలా నవ్వుతావు యౌవనవతీ!" అని అడిగాడు విప్రసత్తముడు. అతని రాగివర్ణ శరీరం. సుదీర్ఘమయిన నాశిక. ఎత్తయిన నుదురు విశాలమయిన ధవళనేత్రాలు తీరుగా చూచింది కళ!

"విప్రోత్తమా! మీ మాటలు వింటేనే నవ్వు వచ్చింది. బ్రాహ్మణులు సత్య సంధులు. మీ మాటలు అమోఘమయినవి అంటారు కదా! అలా దీవించారేమిటి?" అని ఎదురుప్రశ్న వేసిందామె. బ్రాహ్మణోత్తముని భృకుటి ముడిపడింది.

"అవునమ్మా! నీవు సంతానవతివి అయి వంశాన్ని విస్తరించుకోవాలని నా అభిలాష. అలాగే ఆశీర్వదించాను. తప్పేమున్నది" అని అడిగాడు సంశయభరితమయిన స్వరంతో!

"ద్విజుడా! రెండుమాటలు నీవు పలుకరాదు కదా! నేను సంతానవతిని కావటం నీ అభీష్టమా?" అని అడిగింది కళావతి.

అతడు కన్నులు అరమోడ్చి ఆకాశవీధుల వెంట చూచాడు. ఎదుటివ్యక్తి 'ఖసూచి' అయినాడని భ్రమపడిందామె.

కాని అలాటిదేమీ జరగలేదు. అతడి చూపులు కొద్దిక్షణాల తరువాత ఆకాశవీధుల్ని విడిచి క్రిందికి వచ్చాయి. ఆమె ముఖం మీద నిలిచాయి. "అవును మదవతీ! నేను ద్విజుడనే! రెండు మాటలు ఆడువాడను కాదు. పుత్రవతీభవ! అని పంచభూతాల సాక్షిగా ఆశీర్వదిస్తున్నాను" అన్నాడు దృఢతరమయిన సంకల్ప బలంతో!

కళావతి ఆనంద విహ్వల అయింది. మనసు చంద్రోదయమయినప్పటి ఉప్పు సముద్రంలా ఉప్పొంగి పొరలింది. చివాలున వంగి అతని పాదాలకు నుదురు తాకించి మ్రొక్కింది.

"భూసురుడా! నా పేరు కళావతి. నా భర్త పేరు ద్రమిళుడు. నిస్సంతువుగా బ్రతుకుని ఈడ్చటం నిరర్థకమే అనిపించి మనసు



అశాంతి అయింది. గంగా మహాదేవితరంగాల మీదుగా వీచేగాలి మనసుని ఊరడిస్తుందన్న విశ్వాసంతో ఇలా వచ్చాను. నా కోరిక తెలుపు చూపించి ధన్యురాలనుచెయ్యి" అని అర్థిస్తూ హస్తపల్లవాలతో అంజలి ఘటించిందామె. కమండలంలోని జలధారలను ఆమె అంజలిలో ఒంపి "తథాస్తు" అన్నాడు విప్రోత్తముడు.

"ధన్యురాలను. మా గృహానికి దయచేయండి. మనసు విప్పి మీ ముందు పెట్టుకుంటాను. ఆపైన మీ అనుగ్రహం వచ్చినట్లుగా వరమిచ్చి కాపాడండి" అంటూ అర్థించింది కళావతి.

అతడు ఆమెను అక్కడే ఉండ నియమించి, గంగలో మునిగి స్నానమూ, 'జంబూద్వీపే భరతవర్షే భరత ఖండే గంగా తీరే' అంటూ సంధ్యావందనమూ ముగించి తిరిగి వచ్చాడు.

అప్పటికి తూర్పు దిక్కున తొలి తెలి రేకులు విప్పుకుంటున్నాయి. ప్రాతః సమీరాలు శరీరాన్ని చలచల్లగా సోకుతున్నాయి. మనసు గంగాతరంగాలపై తేలియాడే నావలా అవుతోంది. "అతిథీ! నీ పేరడుగవచ్చునా?" అన్నది కళావతి.

"కళ్యపుడంటారు. గంగా తీరమే నా స్వగృహం" అని బదులు చెప్పాడు విప్రోత్తముడు. ఆ పేరు వినగా ఆమె విభ్రాంత అయింది.

"మహనీయుడా! ఈనాడెంత పండుగ దినమోయీ! నీవు అతిథిగా లభించటం విధాతనానుదుట లిఖించినవరాక్షరమే!" అన్నదామె ఉప్పొంగి పొరలుతున్న ఆనందంతో.

"మదవతీ! మనం ముందుకు పోవాలికదా! దారి చూపవలసిన బాధ్యత నీదే! ఆ వెంట నడచివచ్చే బాధ్యత నాది" అంటూ నవ్వాడు కళ్యపుడు. కళావతి తలదింపుకుంది. ముందు నడువసాగింది.

తమ గృహాన్ని పావనం చెయ్యవచ్చిన కళ్యపునికి సాగిలి మ్రొక్కినాడు ద్రమిళుడు.

"వంశపరంపరాభి వృద్ధిరస్తు" అని ఆశీర్వదించాడు కళ్యపుడు. ద్రమిళుడు విస్మయం వల్ల స్థాణువే అయినాడు. ఆనందం పట్టలేక కిలకిలా నవ్వింది కళావతి.

గోపాలకుడయిన ద్రమిళుడు మరొక మారు మ్రొక్కి శలవు తీసుకుని తన కర్తవ్యాలను పాలించేందుకు తరలిపోయినాడు. గంగా తీరమైదానాల వైపుగా అతని ఆలమందలు కదలిపోతున్నాయి.

"అతిథీ! మాగృహాన్ని నీ స్వగృహమే అనుకోవయ్యా! రవంత అయినా సంశయించక మా యింటిలో వున్న క్షణాలను మధురతరమయినవిగా మలచుకో! మీకు

ఈ త్రాసు బరువును కాదు
గుణాన్ని తూచుతుంది!






బరువును ప్రతి త్రాసూ తూచగలదు, కాని ప్రతి త్రాసూ గుణాన్ని తూచలేదు. అలాగే, పళ్లను ప్రతి టూత్‌పౌడర్ శుభ్రం చేయగలదు. కాని చిగుళ్ల సంరక్షణ చేయలేదు.

కేవలం ఫోర్‌హాన్స్ టూత్‌పౌడర్ మాత్రమే పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను సంరక్షించగలదు. మరియు దీని రుచికరమైన నురుగు ఎలాంటిదంటే నోటి నిండా తాజాదనమే!

ఫ్లోరైడ్‌కల
ఫోర్‌హేన్స్
టూత్ పౌడర్
ఉత్తమమైనదే కాదు... సర్వోత్తమమైనది!

312F-202 TEL

సునిశితమైనసంపాదకీయాలకు, సుందరమైన వ్యాసాలకు-
ఆంధ్రజ్యోతి
దినపత్రిక చదవండి!

# సమాచారమ్

## 'బంభరాలు' ఆవిష్కరణ

జులై 30వ తేదీన విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో కంచనపల్లి రాంప్రసాద్ కవితల సంపుటి "బంభరాలు" (విజయ సాహితి ప్రచురణ) ను డాక్టర్ సి. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. శ్రీ మండలి వెంకట కృష్ణారావు. శ్రీ గుత్తికొండ సుబ్బారావు. డాక్టర్ లత. శ్రీమతి ఎస్. వేదవతి. శ్రీ ఆర్. వి. హనుమారెడ్డి. శ్రీ ముక్కామల నాగభూషణం నాటి సభకు హాజరైన ప్రముఖులలో వున్నారు.

## ప్రజా నాట్యమండలిచే నాటికల పోటీ

ఆంధ్ర ప్రజానాట్య మండలి నిర్వహిస్తున్న ప్రదర్శనార్హమైన నాటిక రచనల పోటీలో గెలుపొందే మూడు రచనలకు వరుసగా రు. 1150, రు. 850, రు. 750 ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వుంటాయి. అక్టోబరు 15 లోగా రచనలు పంపేందుకు. యితర వివరాలకు చిరునామా : డాక్టర్ ఎ.వి. విఠల్, అధ్యక్షులు, ఆంధ్ర ప్రజా నాట్యమండలి, మార్కిస్టు కార్యాలయం, విజయవాడ.

## బళ్ళారిలో గ్రంథావిష్కరణ

బళ్ళారి తెలుగు సంస్కృతీ సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీభవనంలో జులై పన్నెండున విద్వాన్ దాదన చిన్నయ్య రచించిన శ్రీ బళ్ళారి దుర్గాంబికా శతకావిష్కరణ శ్రీ ఎ. లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగింది. డాక్టర్ టి. బి. ఎమ్. అయ్యవారు, శ్రీ సురేంద్రబాబు, కుమారి సుంకర వెంకమాంబ, శ్రీ జి.శివనారాయణ, శ్రీ లక్ష్మీకాంత రాజారావు, శ్రీ వై. వెంకటస్వామి నాటి సభలో పాల్గొన్నారు.

## జమ్మికుంటలో సాంస్కృతీ సమాఖ్య

జులై 24 న జమ్మికుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ బాసిరి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో "సాంస్కృతీ సమాఖ్య" కరీంనగర్ జిల్లా విభాగం ఏర్పడింది. శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య స్వాగత వచనాల అనంతరం, శ్రీ ఎ. సుధాకర్ అతిథులను సభకు పరిచయం చేశారు. సమాఖ్య అధ్యక్షులు శ్రీ కర్నె చిరంజీవి, డాక్టర్ వి. తిరుపతయ్య, ముఖ్య అతిథి శ్రీ నమిలికొండ బాలకిషన్ ప్రసంగాల తరువాత కవి సమ్మేళనం జరిగింది.

---

సౌకర్యాలన్నింటిని సమకూర్చటంలో మీ సేవకురాలు సంసిద్ధురాలు" అన్నది కళావతి.

కశ్యపుడు తృప్తిగా నవ్వాడు.

ఆ పగలంతా ఎన్నో పురాణ కథలను కథనం చేసి వినిపించాడు కశ్యపుడు. అత్యంత శ్రద్ధాసక్తులతో విన్నది కళావతి.

"సదవతీ! పూర్వం ఉతథ్యుడనే ముని ఉండేవాడు. అతని భార్య మమత. ఆమె బృహస్పతిని ప్రేమించి అతనితో రతిక్రీడను ఆకాంక్షించింది. అందుకు భర్త అంగీకరించాడు కాని పుత్రుడు దీర్ఘతముడు ఒప్పుకోలేదు. అతడు అంధుడయినాడు. తల్లికోరిక నెరవేరింది.

దీర్ఘతముడు ప్రద్వేషిణిని పెండ్లి చేసుకున్నాడు. కొంతకాలం అయాక ఆమె నీవు నన్ను విడిచిపొమ్మని దీర్ఘతముణ్ణి అడిగింది. అతడు కొడుకులచేత బంధింపబడి గంగలోకి నెట్టివేయబడినాడు.

బలి అనే రాజు దీర్ఘతముడిని రక్షించి ఇంటికి తీసుకుపోయినాడు. బలి నిస్సంతువు కావటంవల్ల దీర్ఘత మునికి తన అర్ధాంగిని అర్పించి సంతానవంతుడు అయినాడు.

వ్యాస భగవానుడు సోదర క్షేత్రాలలో సంతాన బీజాలు అనుగ్రహించటం నీకు తెలిసిన కథే కదా?

అందువల్లనే క్షేత్ర బీజాలలో వంశాంకురం క్షేత్ర ప్రాధాన్యమయినది. "నీవు సంతానవతివి కాగలిగితే ఈ వంశము నిలిచినట్లే కాగలదు" అని బోధించాడు కశ్యపుడు.

అతిథిని విశ్రాంతికి విడిచిపెట్టి ఆ పగలంతా ఆ కథలను గురించి ఆలోచిస్తూ సాయంత్రానికి ఒక నిర్ణయానికి వచ్చింది కళావతి.

గోధూళి వేళ అయింది. ఆలమందలు మరలి వస్తున్నాయి.

ద్రమిళుడు పనివారిని తొందరించి ఆలమందలను గోశాలలకు తోలించాడు. అప్పటికి ఎంతో అలసటగా ఉంది. విశ్రాంతి దొరికింది. అతిథి గురించి ఆలోచిస్తూ గృహ అంతర్భాగానికి వచ్చాడు.

భర్తకు ఎదురువెళ్ళి పాదతీర్థంయిచ్చింది కళావతి. మట్టిపాత్రలో అప్పుడే పిండిన ఇక్షు రసాన్ని అందించింది. అతడు సేద తీరిన తరువాత ఏకాంత ప్రదేశానికి వెంట పెట్టుకుపోయిందామె.

"ఏమిటిదంతా?" అన్నాడు ద్రమిళుడు విస్మయంగా!

"ఓయీ ద్రమిళుడా! జీవిత సహచరుడా! అంతా నీకు చెప్పాలని పగలంతా ఎదురు చూస్తూ గడిపాను. మన వంశం నిర్వంశం కాకుండా ఉండేదారి దొరికినది. ఇది నీకు సంతోషకరమయిన వార్త కాదా!" అని అడిగింది కళావతి.

అవునని తల ఊగించాడు ద్రమిళుడు. ఈమె ఇలాగే ఏవో తంటాలు తెచ్చిపెడుతుంది. బిడ్డలు లేరన్న దిగులుతో మనోవేదన పడుతున్న అర్ధాంగిని అర్థం చేసుకోవాలి. ఆమె చిత్తశాంతికి రవంత ఓర్పు వహించటం అవసరమని భావించాడు ద్రమిళుడు.

ఆమె చెప్పేవన్నీ సావధాన చిత్తుడై విన్నాడు. అతిథిగా ఇంట ప్రవేశించిన కశ్యపుడు ఆ పగలంతా తనకు చెప్పిన కథలను ద్రమిళునికి చెప్పి వినిపించింది కళావతి.

అంతా అయాక సంతానవంతులయిన దంపతులు వంశాన్ని నిలుపుకోవటంలో క్షేత్రబీజ ప్రాధాన్యతల గురించి మాట్లాడటం ప్రారంభించింది. ద్రమిళుడు దెబ్బ తిన్న బెబ్బులిలా చూశాడు.

అతనిలో పుంభావన అహంకరించింది. గుహనించి అప్పుడప్పుడే నిద్రలేచివచ్చిన సింహంలా జూలు విదిల్చి ఆవులించింది.

సంతానం లేకపోవడం దురదృష్టమే కాని ఇటువంటి చపల చిత్తురాలు భార్యగా లభించటం దౌర్భాగ్యంకూడా అవుతుంది అని ఆలోచించాడు అతడు. మనసు వేదనా తరంగిణి అయిపోయింది.

"కళావతీ! కశ్యపుడు పండితుడే కావచ్చు. నీకు ఎన్నో కథలు చెప్పివుండవచ్చు. అవి నీకు సమ్మతం కావటం దురదృష్టమే, నాలో దక్షిణాది రక్తం ప్రసరిస్తోంది. ఇటువంటి ఆలోచన నీకు రావటం నాకు తల వొంపులు తెస్తోంది" అన్నాడు ద్రమిళుడు బాధాపూరితమయిన స్వరంతో.

తాను తల్లి కావటమే ధ్యేయంగా, క్షేత్ర ప్రాధాన్యంతో వంశాన్ని నిలుపుకోవచ్చునన్న బోధల కారణంగా ఆమెకు భర్త చెప్పిన మాటలు రవంత అయినా అర్థం కాలేదు.

"సంతానవతులు కావటం తల వొంపులకే అయితే ఈ సృష్టి ఇంత కాలం నిలిచేదా! ఆర్య సంప్రదాయంలో క్షేత్ర బీజాల విచక్షణ ఎంతగా విశ్లేషించబడిందో మీకు తెలియదా! మీరు మరొక అర్ధాంగిని చేపట్టి ఆమె వల్ల పుత్రుడు ఉదయిస్తే మన వంశం నిలిచినట్లే కదా! అలాగే నేను మరొకరివల్ల సంతానవతిని అయితే వంశం నిలిచినట్లు కాకుండా పోతుందా! ఏమిటి మీ చాదస్తపు ఆలోచనలు.

సంశయాలను విడిచిపెట్టండి. కశ్యపుని వల్ల నేను తల్లిని కాదలచుకున్నాను" అంటూ ఘంటాపథంగా తన నిర్ణయాన్ని తెలిపింది కళావతి.

ద్రమిళునికి తల తిరిగిపోయినట్లు

అయింది.

అతడు మౌనం వహించాడు.

భర్త తన నిర్ణయాన్ని తెలుపుతాడన్న ఆసక్తితో మూడు రాత్రులు నిద్రలేకుండా ఎదురు చూచింది కళావతి. ఆమె ఆరాటాన్ని, మాతృత్వ ఆకాంక్షనూ, దాని మహనీయతనూ, వివశత్వాన్ని అర్థంచేసుకున్నాడు ద్రమిళుడు. మూడవ దినాన ఒక నిర్ణయానికి వచ్చాడు.

"కళావతీ! మాతృత్వం గురించిన మహత్వపూర్ణమయిన నీ ఆకాంక్షను అర్థం చేసుకున్నాను. ఒక ఉత్తమ లక్ష్యం సాధించేందుకు అస్తవ్యస్తపు దారి త్రొక్కరాదు. అలా త్రొక్కి సాధించేది ఉత్తమ లక్ష్యం కాబోదు.

లక్ష్యం ఉత్తమమయినది అయినప్పుడు సాధనకూడా ఉదాత్తంగానే ఉండాలి. నీవు ఆ దారినించి తప్పిపోయినావు.

కశ్యపుడు నీ కడుపు పండిస్తాడు. అతనినే ఆశ్రయించు. కాని ఎన్నడూ నీ బిడ్డను నా బిడ్డగా భావించి ఎత్తి ముద్దాడలేను. అతడే మన వంశాంకురమని పొంగిపోలేను." అన్నాడు ద్రమిళుడు.

"ఓయీ! జీవిత సహచరుడా!! నేను సంతానవతిని అయాక నీవు మనసు మార్చుకుంటావు. నా మనసులో హృదయంలో నీవే ఉన్నావు, ఉంటావు. ఒక సారి యీ గుండె తలుపులు నీ పిలుపుతో తెరుచుకున్నాయి. నిన్ను లోపలకు ఆహ్వానించి అక్కడ నీ రూపం పదిలం చేసుకున్నాను.

వంశాన్ని నిలుపుకునేందుకు మాత్రమే నేను కశ్యప బ్రాహ్మణుని వెంట పోతున్నాను. సంతానవతిని అయి తిరిగి వచ్చాక మంచి మనసుతో స్వాగతమిస్తావని ఆశిస్తాను" అంటూ అతని పాదాలకు నుదురు తాకించి నమస్కరించింది కళావతి.

ద్రమిళుడు కన్నులు గట్టిగా మూసుకున్నాడు. రెండు కన్నీటి బిందువులు టప్పున రాలి నేలలో ఇంకిపోయినాయి.

అప్పటికే కశ్యపునితో కలసి గంగాతీరానికి వెళ్ళిపోయిందామె. భూమాత ఒక్కటే ప్రకృతి అనుకుంటే ఆరు ఋతువులు. స్త్రీ ప్రకృతి స్వరూపిణి అనుకుంటే పన్నెండు ఋతు చక్రాలు గడిచిపోయినాయి. కళావతి రూపాన్ని మనసులోంచి చెరిపివేసుకుని బ్రహ్మచర్యాన్ని అవలంబించాడు ద్రమిళుడు. భర్త రూపాన్ని గుండె గోడలమధ్య పదిలపరచుకుని శరీరాన్ని కశ్యపునికి అర్పించింది కళావతి.

అది ప్రకృతి ధర్మంగా, దయా గుణంతో ఒక గొడ్రాలికి వరదాన మిస్తున్న పుత్రభిక్షగా, ఒక స్త్రీ అంతర్యాన్నిదహించివేస్తున్న పుత్ర కామన అనే అగ్నినిచల్లార్చే యజ్ఞంగా భావించి ఆమె శరీరంతో తన శరీరాన్ని అనుసంధానం చేశాడు కశ్యపుడు.

అంతదనుక గొడ్రాలయిన కళావతిగర్భవతి అయింది. ఆకు రాలిన రసాల వృక్షాలు చివుళ్ళు తొడిగినాయి. మల్లెపందిళ్ళు మొగ్గ తొడిగినాయి. ప్రకృతి పల్లవించింది.

పది మాసాలు మోసి పండంటి బిడ్డను కన్నది కళావతి. కశ్యపుడు మంచి మనసుతో ఆశీర్వదించాడు.

"అమ్మా! ఒక శోకహతురాలయిన స్త్రీ అంతర్యంలోని అగ్నిని చల్లార్చే యజ్ఞంగా భావించి నీకు మాతృత్వం ప్రసాదించాను. నీ మనసుని నేను మలిన పరచలేదు. నీ శరీరాన్ని మలిన పరచినానని ఎవరైనా అనుకుంటే అది ప్రకృతి ధర్మాలను, మాతృత్వాన్ని "వెవ్వెవ్వె" అని వెక్కిరించటమే కాగలదు.

వంశాన్ని ఉద్ధరించుకున్న అదృష్టశాలివని. వీడ్కోలు, ఇంక వెళ్ళిరా" అన్నాడు కశ్యపుడు. కళావతి అతని పాదాలకు మ్రొక్కింది.

"నా కడుపు పండించావు. నా ఆశలు పండించావు. నా అంతర్యంలో మల్లెలచలువ పందిళ్ళు చివుళ్ళు తొడిగించావు. ద్విజుడా! నా బ్రతుకునే అర్థవంతం చేసినావు. నీవు లోకకల్యాణ కాంక్షాపరుడవన్న మాట చరిత్ర మరువదు లేవోయీ! కృతజ్ఞతలతో శలవు తీసుకుంటున్నాను" అన్నది కళావతి.

బిడ్డను పొత్తిళ్ళలో ఎత్తుకుని తన వాడయిన పురుషుని కోసం పరుగు పరుగున వచ్చిందామె. ద్రమిళుడు గంగా తీరాన వున్నాడని తెలిసి ఆ వైపుగా పయనం సాగించింది.

"ఇదిగో మన వంశాంకురం" అని పొత్తిళ్ళలోని బిడ్డను భర్తకు అందించాలన్న ఆశతో ఆ తల్లి వివశ అయిపోయింది.

పుత్ర కామనను పండించుకున్న తల్లి ఉత్సాహంతో నడిచింది.

ద్రమిళుడు సైకతాలమీద-అనగా గంగా తీరంలోని యిసుక పర్రలమధ్య బ్రతుకు అర్థాలను అన్వేషిస్తున్నాడు. ఆ ఇసుక మేటలవలెనే ఆలోచించిన కొద్దీ బ్రతుకు నిరర్థకమయిందన్న నిర్ణయానికి వచ్చాడు. గంగ మడుగులో తలమునక వేయాలనిపించింది.

అడుగు ముందుకు వేశాడు ద్రమిళుడు.

అప్పుడే అక్కడకుచేరిన కళావతి గంగాదేవి గర్భంలో కలిసిపోతున్న భర్తనుచూసి నిస్సహాయంగా విలపించింది. ఉలికిపడిన పసిపాపడు కెవ్వుమన్నాడు. బిడ్డవంకకు చూపు మరల్చుకున్నదామె! భర్త గతం! బిడ్డదే భవితవ్యం అనుకుంది!!


# మూలశంకకు

త్వరగా నమ్మకమైన

# హెడన్‌సా

విరేచనముతో చికిత్సను పొందండి

శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగాదురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కొతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసుచేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తాయి మల విసర్జనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

2 TG.A



# మీకు బేబి/బాబు కావాలా?



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష సంధ్యాదోష నివారణ వివరములు ఉచిత వివరములకు

## శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి
రైల్వేస్టేషన్ దగ్గర
తెనాలి-2

శివ లైను, కేదారేశ్వరపేట
విజయవాడ-3